# అవతలి తీరం

## నంబూల సుశీలాదేవి

ఇంజనీరింగ్ కాలేజి ఆవరణలో ఆరోజు అసాధారణమైన నిశ్శబ్దం రాజ్యం ఏలుతోంది.

ఆ ప్రశాంతత తుఫాను ముందటి ప్రశాంతతలా వుంది.

తెలతెలవారేసరికి అందరి మొహాల్లోనూ ఆందోళన పెగలు కక్కుతోంది.

ఎక్కడ ఏ విధమైన అగ్నిపర్వతం పేలుతుందోనని అందరి గుండెలు దడదడ లాడుతున్నాయి.

ఒకరకమైన వేదనతో, ఆవేదనతో, కోపంతో, నిర్లిప్తతో, అసహాయతతో అందరి మనస్సులూ నిండివున్నాయి.

ఆరోజు రాగింగ్ ఓ పిల్లవాడిని బలితీసుకుంది.

కాలేజీ వాతావరణానికి అలవాటుపడటానికి తమాషాగా చేసే రాగింగ్ చాలా విద్యాలయాల్లో వికృతంగా వెర్రితలలు వేసి అప్పుడప్పుడు నరబలిని కోరుతోంది.

శశాంక రూంలో అశాంతిగా చిరాగ్గా పచార్లు చేస్తున్నాడు.

"రఘూ! ఇప్పుడు చూడు. పోలీసులు వస్తారు. గొడవలు అవుతాయి. కాలేజి కొన్నాళ్లు మూసేస్తారు. పరీక్షలు వాయిదాపడి ఎప్పుడో మళ్లీ వాళ్ల యిష్టం వచ్చినప్పుడు పెడతారు. ఏప్రియల్‌లో చివరి సెమిస్టరు అయిపోతే వీసా ఫార్మాలిటీస్ అయి అక్కడ సెమిస్టరు మొదలు కాకుండా వెళ్లగలగాలి. ఎవరో తుంటరివాళ్లు యిటువంటి పనులు చేస్తారు. మధ్యలో మనలాంటి వాళ్లకి యిటువంటి శిక్ష పడుతుంది" అన్నాడు తీవ్రంగా.

రఘువీర్ అన్నాడు.

"శశీ! ఆ పిల్లవాడిని తల్చుకుంటే బాధగా లేదురా? నువ్వు అమెరికా ఈ సంవత్సరం కాక పోతే తర్వాత వెడతావు. ఆ అబ్బాయిని తల్చుకుంటే అన్యాయం. ఎమ్సెట్‌లో మంచి రాంకు తెచ్చుకుని చేరేడు. తల్లిదండ్రులకు ఒకడే కొడుకట. అయినా జోసెఫ్ గాంగు మరీ మితిమీరి పోతున్నారు. లేత పిల్లవాడిని అన్యాయంగా బలి తీసుకున్నారు."

శశాంక అసహనంగా అన్నాడు.

"సరే! మనని మాత్రం మన సీనియర్లు ముప్పతిప్పలూ పెట్టలేదూ? ఫ్రెషర్స్‌డే అయ్యేవరకూ వంట్లో బాగుండలేదని యింటికి పోయి వుండాల్సింది. ఇక్కడ కూర్చోని రాగింగు చేయించుకుని మరీ చచ్చిపోవాలా?"

రఘువీర్ మాట్లాడలేదు.

తిరిగి శశాంక అన్నాడు.

"అసలు యిప్పుడు ప్రొఫెసర్లంతా కూర్చుని ప్రిన్సిపాల్‌కు నూరి పోస్తారు. అనివార్యకారణాల వలన కళాశాలను నిరవధికంగా మూసేస్తున్నామని తాటికాయలంత అక్షరాలతో రాసేస్తారు. హాస్టళ్లన్నింటినీ ఖాళీ చేయించేస్తారు. మనం పెట్టేబేడా సర్దుకుని వూళ్లకి పోవాలి. ఇక్కడయితే లైబ్రరీ వుంటుంది కనుక జీఆర్యీకి, టోఫెల్ కీ బాగా ప్రిపేరవచ్చును. అంతా గందరగోళం."

రఘువీర్ మనసంతా చనిపోయిన విద్యార్థి చుట్టూ పరిభ్రమిస్తోంది.

అతని తమ్ముడు యాక్సిడెంట్‌లో పోయాడు.

తల్లీ తండ్రీ యిద్దరూ కూడా జీవితంలో మరి మామూలు మనుష్యులు కాలేకపోయారు.

జీవచ్ఛవాల్లా బ్రతుకుని ఈడుస్తున్న తన వాళ్లను తల్చుకుంటే కడుపుకోత ఎంతటి మహాశాపమో అనిపిస్తుంటుంది రఘువీర్‌కి.

శశాంక కంఠం విని ఆలోచనల్లోంచి తెప్పరిల్లేడు.

"రఘూ! నువ్వు రూంలో వుంటావా? నేను ఓసారి గీతను కల్సుకొని వస్తాను. ఈపాటికి లేడీస్ హాస్టలంతా కన్నీటి వరదల్లో మునిగిపోయి వుంటుంది."

హాస్టల్‌కి వెళ్లేదారిలోనే గీత ఎదురు వచ్చింది.

"శశీ! నోటీస్‌బోర్డు చూసావా?" అంది కంగారుగా.

"అవును. దారిలో మనక్లాసుమేట్లు చెప్పారు. హాస్టళ్లన్నింటినీ వెంటనే ఖాళీ చేసి వెళ్లిపోవాలని నోటీస్ పెట్టారట. నీ సంగతి ఏమిటి?"

"ట్రయిన్ రిజర్వేషన్ దొరకదు. బస్సులో వెళ్లిపోతాను. అది నీకు చెప్పాలనీ బయల్దేరాను."

"నేనూ ఏదో రైలు పట్టుకుని విజయవాడ వెళ్లిపోతాను. తరచూ ఫోన్ చేస్తుండు. నేనూ కూడా చేస్తూవుంటాను."

గీత ఆర్ద్రంగా అంది.

"శశీ! ఐ మిస్ యూ"

శశాంక గీతవైపు ఆరాధనగా, తమకంగా చూసేడు.

"నువ్వు మాటల్లో చెప్పావు. నేను చెప్పడానికి మాటలు చాలవు. నువ్వు కనపడని రోజు నాకు చాలా చాలా ఇరిటేటింగ్‌గా వుంటుంది."

"రేపు రాత్రి నీ నుంచి ఫోన్‌కాల్‌కి ఎదురుచూస్తూ వుంటాను"

"ఒకె! సీయూ."


శశాంక రూంకి వచ్చి గబగబా సామాను సర్దుకొనే లోపల హాస్టళ్లన్నీ ఖాళీ అయిపోతున్నాయి.

అవతలి బ్లాకులో ఓ గ్రూపువాళ్లు ఎవర్నో



### షారూఖ్ స్నేహం

బంధువులకంటే మిత్రులే కష్ట సమయాల్లో ఆదుకుంటారని షారూఖ్ ఖాన్ అంటుంటాడు. తనకు కెరీర్ మొదట్లో సహాయ సహకారాలందించిన 'కుచ్ కుచ్ హోతాహై' దర్శకుడు కరన్ జోహార్ పాత మారుతి -800 కారులో రావడం చూసిన షారుఖ్ వెంటనే అతణ్ణి షోరూంకు తీసుకెళ్లి కొత్త ఒపెల్ ఆస్ట్రా కారు కొని ప్రజెంట్ చేశాడట. ఎ ఫ్రెండ్ ఇన్ నీడ్... అంటే ఇదేనేమో!



కొట్టారు. వాళ్లు మళ్లీ ఎవర్నో కొట్టారు.

రాగింగ్ గొడవ క్రమంగా కులాల సంగ్రామంలోనికి రూపుమారుతోంది.

• పోలీసు వ్యాన్లన్నీ హడావుడిగా తిరిగేస్తున్నాయి.

శశాంక సామానుతో ఆటోలో బయటపడేసరికి కాంపస్‌లో లాఠీచార్జి జరుగుతోంది.

* * * * *

"కంగ్రాట్స్ శశీ! నువ్వు చాలా మంచిస్కోరు తెచ్చుకున్నావు" అంది గీత.

శశాంక నిండుగా నవ్వుతూ అన్నాడు.

"నీది మంచి స్కోరే కదా!"

గీత నవ్వింది.

"ఏదో నీతోపాటు సరదాగా వాగేను. స్టేట్స్‌లో చదవడానికి కాదా. నేను కేట్ కూడా వ్రాస్తాను."

శశాంక ఆశ్చర్యంగా అన్నాడు.

"స్టేట్స్ వెళ్లి ఎమ్మెస్ చేద్దాం గీతా! మళ్ళీ ఇండియాలో బిజినెస్ మేనేజ్‌మెంట్ చేసే ఆలోచన ఏమిటి?" గీత ఒక్కక్షణం నిశ్శబ్దంగా వుంది.

తరువాత నెమ్మదిగా అంది.

"స్టేట్స్ వెళ్లటం గురించి నేను సీరియస్‌గా ఆలోచించడం లేదు. నెమ్మదిగా నేను ఓ నిర్ణయం తీసుకోవాలి."

శశాంక మొహంలో ఆశ్చర్యం పురులు విప్పింది.

"ఏం గీతా! ఏమయింది నీకు? నేను స్టేట్స్‌కి వెళ్లి తీరతాను. నాకు మంచి యూనివర్సిటీలో సీటు వస్తుంది. నీకు కూడా మంచిచోట సీటు దొరుకుతుంది. నేను స్టేట్స్‌లో వుండి నువ్వు ఇండియాలో వుండటం అనే ఆలోచన నేను భరించలేను."

గీత అంది. "నేను ఇంకా లోతుగా సాధకబాధకాలు ఆలోచించుకుని ఓ నిర్ణయానికి రాలేను."

శశాంక అన్నాడు తీవ్రంగా, " ఈరోజు నీ బుర్ర చెడింది. సరేలే! తర్వాత ఆలోచించవచ్చును. మనం ఈ చాప్టర్ ఈరోజు చదవడం పూర్తి చేసేద్దాం. ఇంక నాలుగ్గరోజుల్లోకి ఫైనల్ సెమిస్టరు వచ్చేస్తోంది".

ఇద్దరూ సబ్జెక్ట్‌ని చర్చించుకోవటంలో మునిగిపోయారు.

* * * * *

సూప్‌ని చెంచాతో కలుపుతూ అంది గీత. "శశీ! ఇండియాలో కూడా మంచి అవకాశాలు వున్నాయి. నువ్వు మీ వాళ్లకి ఒక్కడివి. నేనూ మా వాళ్ళకి ఒక్కదాన్నే కదా! మనం అక్కడకి ఎమ్మెస్ అంటూ వెడతాం తరువాత ఉద్యోగం వెతుక్కుంటాం. తర్వాత నెమ్మదిగా అక్కడ సిటిజన్‌షిప్ కోసం తంటాలు పడలాం. ఈ లోపున ఇక్కడ మనవాళ్లు పెద్దవాళ్లవుతారు. అక్కడకి వచ్చి వుండటానికి వాళ్లకి యిష్టం వుండదు."

అప్రియమైన విషయాన్ని వింటున్నట్లున్న శశాంకని చూస్తూ అంది గీత.

"మా పెదనాన్న గారి యిద్దరు పిల్లలూ అమెరికాలో సెటిల్ అయ్యారు. ఇక్కడ ఈయన రిటైరయ్యారు. కొడుకులు డాలర్లు పంపుతారు. ఏడాదికో రెండేళ్లకో వస్తారు. ఇక్కడ భార్యా భర్తా బిక్కు బిక్కు మంటూ వుంటారు. అక్కడకీ ఓసారి కొడుకుల దగ్గరకి వెళ్లి రెండునెలలు కూడా వుండలేకపోయారు. వాళ్ల రూట్స్ యిక్కడ వున్నాయి. వాళ్లు అక్కడ వుండలేరు. ఇక్కడ పెద్దతనంలో వంటరిగానూ వుండలేరు. మా అమ్మనీ, నాన్ననీ అటువంటి పరిస్థితులలోకి నేను నెట్టలేను. క్యాంపస్ ఇంటర్వ్యూలో మనకి మంచి ఉద్యోగాలు వచ్చేయి. నేను ఇండియా వదిలి రాలేను."

శశాంక మొహం కోపంతో ఎర్రబడింది.

"గీతా! నువ్వు నావైపు మంచి కూడా ఆలోచించు. ఇక్కడ అంతా లంచగొండితనం, రెడ్ టేపిజం, .బాసిజమ్, వీటన్నింటితోనూ పిచ్చెక్కిపోతుంది. బాస్‌కి నచ్చితే సరేసరి లేకపోతే ఉద్యోగంలో కూడా పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళీ అక్కడే వున్నట్లుంటుంది. మన క్యాంపస్ చూడు. క్లాసులో ఫస్టురాంకు ఎవరికి వస్తోంది? ప్రొఫెసర్లకి బాగా తైరా వడ్డించేవాడికి రాంకు వస్తోంది."

"అయినా ఇది మనదేశం."

"దేశభక్తి అన్నం పెట్టదు గీతా డియర్! ప్లీజ్! నాతోపాటు నువ్వు అప్లయ్ చెయ్. మనిద్దరం కలిసి వెడదాం. మనవాళ్లని కూడా మనం వదులుకోనక్కరలేదు. ఈ దేశంలో వున్న క్యాస్ట్ పాలిటిక్స్, రకరకాల రిజర్వేషన్లు ఈ బురదలో మనం ఎందుకు పడాలి? మనం మన జీవితాలను

చక్కగా మలుచుకోవచ్చును."

గీత మృదువుగా అంది.

"నిజమే శశీ! నీ వాదన కాదనటం లేదు. సరదాగా ఆ దేశాన్ని చూడాలంటే కొన్నాళ్లు పని చేసి రావడానికి ఎన్నో అవకాశాలు వున్నాయి. కాని చదువూ, రిసెర్చీ అంటూ పెట్టుకుంటే యింక వెనక్కి రాలేము."

"లేకపోతే వచ్చిన నష్టం ఏముంది? మనంలేక పోతే ఇండియా తలక్రిందులవదుగా?"

శశాంక మాటలకి గీత నవ్వింది.

"కాని మనం-సారీ! నేను ఇండియాలో లేకపోతే తలక్రిందులవుతాను."

శశాంక ప్రయాసతో అన్నాడు.

"అంటే నన్ను ఒదులుకోవడానికి కూడా సిద్ధంగా వున్నావన్నమాట."

గీత మొహంలో రక్తం యింకిపోయింది. పెద వులు వణికాయి.

గుండెల్లో సన్నగా కోసిన భావన. ఒక్కక్షణం ప్రపంచం శూన్యంగా అనిపించింది. నెమ్మదిగా తనను తాను కూడదీసుకుంది.

మాటలను నెమ్మదిగా పేరుస్తూ అంది.

"శశీ! మూడేళ్ల అనుబంధం మనది. మన జీవితనదలి మారిపోతోంది. మన గమ్యాలు వేరు మార్గాల్లో పయనిస్తున్నాయి. నీ అంతటి మంచి స్నేహితుడు మరి ఈ జీవితంలో నాకు దొరుకు తాడని ఆశలేదు. మనిద్దరం స్నేహితుల్లానే మిగిలి పోవాల్సిన తరుణం వస్తున్నట్లుంది. ఈ పరిస్థితిని ధైర్యంగా ఎదుర్కోవాలి. అంతకంటే మార్గం లేదు."

శశాంక మొహం వివర్ణం అయింది.

గీత... తన ప్రియమైన గీతను తన మార్గానికి తెచ్చుకోలేకపోతున్నాడు.

తన గమ్యాన్ని తాను మార్చుకోవడానికి సిద్ధంగా లేదు.

పిచ్చిగీత... ఏమిటీ దేశం- తల్లిదండ్రులూ అంటోంది.



## తిట్టించుకున్న దీప్తి భట్నాగర్

సినిమాలో అవకాశం ఇచ్చేంత వరకు బి.ను భాష్ అనే దర్శకుని ఇంటి చుట్టూ తిరిగి కడువు, కాలూ పట్టుకుని బతిమాలి 'దుల్హన్ బను మై తేరే' లో హీరోయిన్ వేషం సంపా దించింది దీప్తి భట్నాగర్. తీరా అసలు విషయానికొచ్చేసరికి పట్టు బిగించేసరికి దీప్తిని అమ్మనాబూతులు తిట్టాడట సుభాష్ దాంతో సినీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ పంచన చేరింది దీప్తి.

ఇద్దరూ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా అమెరికాలో ఎంత చక్కటి జీవితాన్ని అనుభవించవచ్చును.

ఈ వెర్రిపిల్ల ఎంత చెప్పినా వినడంలేదు.

గీతలేని జీవితం తనకి ఊహించుకోవడానికే దిగులుగా వుంది.

తన ఊపిరి గీతా!

తన సర్వస్వం గీత.

ఏమయినా గీతను ఒప్పించగలననే ఆత్మవిశ్వా సంతో అతని మొహం ప్రకాశవంతం అయింది.

* * * * *



## ఆడవాళ్ళ వెంటపడుతున్న చంద్రచూర్

బాలీవుడ్‌లో క్లబ్బులకీ, పార్టీలకీ ఎంతమంది అమ్మాయిల్ని వేసుకెళ్తే అంత పాపులారిటీ వస్తుంది. పాపం తన ప్రక్కన నటించిన హీరోయిన్లందరూ చంద్రచూర్ సింగ్ మంచివా డేనని స్టేట్‌మెంట్లయితే ఇస్తున్నారు గాని, అతనితో కలసి పార్టీలకు మాత్రం రానంటు న్నారు. అందుకే ప్రియాగిల్, అంజలా జవేరి ఇలా కన్పించిన అందరికీ ఫోన్లు చేసి మరీ బతిమాలుతున్నాడట ఈ చంద్రుడు.

"గీతా! రిసెప్షన్‌లో ఎవరో నీకోసం వెయిట్ చేస్తున్నారు"

ఫోన్ మెసేజ్ అందుకుని గీత వచ్చింది.

రఘువీర్ గీతకోసం వెయిట్ చేస్తున్నాడు.

గీతమొహం చిరునవ్వుతో విప్పారింది.

"అరె! నువ్వా రఘూ! ఎప్పుడు వచ్చావు?"

రఘువీర్ గీతను చూస్తూ అన్నాడు.

"గీతా! కాసేపు అట్లా తిరిగి వద్దాం. రాగలవా?"

"తప్పకుండా! ఇక్కడే వుండు. మా బాస్‌కి చెప్పి వచ్చేస్తాను"

గీతా, రఘువీర్ కొంత దూరం నడిచి ఓ రెస్టారెంట్‌లో కూర్చొన్నారు.

గీత యిద్దరికీ ఆర్డరు యిచ్చింది.

"ఇప్పుడు చెప్పు రఘూ! ఏమిటి నీ ఆకస్మిక ఆగమనం?"

రఘువీర్ కాసేపు మాట్లాడలేదు.

తర్వాత అన్నాడు నెమ్మదిగా.

"శశాంక గురించి నీతో మాట్లాడాలని వచ్చాను."

"ఊహించాను" అంది గీత నిర్లిప్తంగా.

"గీతా! నేను మీ మధ్య మీ వ్యక్తిగత వ్యవహారా లలో కలగచేసుకుంటున్నానని అనుకోకు. కాని శశి చాలా బాధపడుతున్నాడు. తనకి వీసా వచ్చేసింది. ఈ నెలలో వెళ్లిపోవడానికి సిద్ధం అవుతున్నాడు. నువ్వు తర్వాత అయిన కనీసం వస్తావని ఆశ తనకి లేదు. నీకు తెలుసుగా శశి ఎంత స్థిరమైన నిర్ణయాలు తీసుకుంటాడో! మీరిద్దరూ యిట్లా విడిపోవటం మీ యిద్దరికీ కావల్సిన వ్యక్తిగా నాకు చాలా బాధగా వుంది."

గీత మౌనంగా వుండిపోయింది.

రఘువీర్ తిరిగి అన్నాడు.

"సారీ! గీతా! మీ యిద్దరి గురించి తెలుసు కనుక నీ దగ్గరకు వచ్చాను. ఏమనుకోవు కదా!"

" లేదు లేదు అయాం హాపీ! నువ్వు మా పట్ల యింత అవగాహన వున్నందుకు సంతోషంగా వుంది రఘూ! నేను ఇండియా వదలదలుచుకోలేదు. నా పాయింట్లు నాకున్నాయి.

గీతకు చిన్నప్పుడు తాతయ్య చెప్పిన కథ గుర్తుకు వస్తూంటుంది. ఎక్కడో పుస్తకంలోనిది చదివి వినిపించాడు.

ఓ ఆవు తోటి ఆవులతో ఎప్పుడూ నది ఒడ్డున పసరిక మేస్తూ వుంటుంది.

దానికి నదికి ఆవలి వడ్డున వున్న పచ్చిక పచ్చగా ఒత్తుగా కనపడుతూ వుంటుంది.

ఓ రోజు మందలో నుంచి తప్పించుకుని నదిని దాటడానికి ప్రయత్నిస్తుంది.

ఏటి వాలుకి ఎదురీదుతూ, ప్రవాహం వడికి కొట్టుకుని పోకుండా అతి ప్రయాస పడి అలసి పోయి అలసిపోయి ఆకలితో నీర్సంతో అవతలి తీరం చేరుతుంది.

అక్కడ పసరిక తమవైపు కంటే పొట్టిగా పల్చగా వుండి ఆవు ఆకలి తీర్చలేకపోతుంది.

నీటివాలులోని వేగాన్ని తిట్టుకుంటూ, సుడిగుం డాలను ఎదుర్కొంటూ ఆకలితో నీర్సంగా వున్న



ఆవు తమ ప్రాంతాన్ని ప్రేమగా చూసుకుంటూ ప్రవాహానికి ఎదురీదుతుంది.

అవతలితీరం పచ్చన అనుకుంటూ కొనప్రాణంతో తమ సీమను చేరుతుంది.

గీత మొహంలో ఉదాసీనతను చూసి రఘువీర్ మాట్లాడలేకపోయాడు.

చివరగా అన్నాడు.

"ఏమన్నా మాట్లాడు గీతా!"

గీత అంది స్థిరంగా.

"శశి ఆలోచనలు వేరు. నేను అతన్ని తప్పు పట్టడం లేదు. ఇంక మా దారులు వేరవ్వక తప్పటం లేదు."

రఘువీర్ అన్నాడు.

"గీతా! నీ ఆలోచనలు మంచివి కావటనం లేదు. నేనూ మా వాళ్లని వదిలేసి దేశాలు పట్టిపో లేను. అసలే తమ్ముడు వాళ్లని అట్లా అన్యాయం చేసాడు. మా వాళ్లకి నేనైనా ఈ దేశంలో లేకపోతే వాళ్లు తట్టుకోలేరు. కాని...కాని శశాంకా, నువ్వు ఎంత చక్కటి జంట. ఈ విషయంలో మీరు బ్రేక్ అవటం నాకు చాలా బాధ కల్గిస్తోంది."

మళ్లీ తిరిగి అతను అన్నాడు.

" ఎనీవే! మీ యిద్దరూ ప్రాజ్ఞులు. మీ యిద్దరికీ కావాల్సిన స్నేహితుడిగా నా సలహా నేనిచ్చాను. కొంచెం ఒకసారి వీలైతే ఆలోచించు గీతా!"

గీత నవ్వింది.

"రఘూ! నీ సెంటిమెంట్స్‌కి చాలా థాంక్స్. నా నిర్ణయం మారదు. శశి ఎప్పుడు వెళ్తాడో తెలిస్తే వచ్చి సెండాఫ్ యిస్తాను. నువ్వు వస్తావుగా!"

"రాకుండా ఎట్లా వుంటాను. నేను నీకు ఫోన్ చేస్తాను. అసలు నీకు చెప్పకుండా శశి వెళ్లడు."

అతను మరి సంభాషణ పొడిగించలేదు.

ఇద్దరూ ఎవరి ఆలోచనల్లో వాళ్లు మునిగిపోయారు.

* * * * *

తల్లిదండ్రులు చెప్పిన జాగ్రత్తలు వింటూ శశాంక ఆదుర్దాగా బయటకు చూస్తున్నాడు.

అతని మొహంలో సంతోషం తొణికిసింది.

గీతా, రఘువీర్ తొందర తొందరగా వస్తున్నారు.

చేతిలో బొకేని శశాంకకు అందించి, అంది గీత "ఆల్ ది బెస్ట్ శశీ!"

".....గీతా!"

శశాంక కంఠంలో సుడులు తిరుగుతున్న బాధను చూసి నిలువెల్లా కదిలిపోయింది గీత.

మాట్లాడలంటే కంఠం వణుకుతోంది.

చెకిన్ టైం అయి తల్లిదండ్రులకూ, గీతకీ, రఘువీర్‌కీ చేతులు వూపుతూ లోపలకు వెళ్లిపోయాడు శశాంక.

శశాంక తల్లి పమిటలో మొహాన్ని దాచుకుంది.

శశాంక తండ్రి ఓదార్పుగా ఆమెను పొదివి పట్టుకున్నాడు.

రఘువీర్ ఆవిడదగ్గరకు వెళ్లి అన్నాడు.

" తొందరలో తిరిగి వస్తాడు. బాధపడకండీ ఆంటీ!"

కాసేపటికి ఆకాశంలో ఎగిరిపోతున్న విమానం వైపు చూస్తూ అనుకుంది గీత.

"అవతలి తీరం పచ్చన"

తరువాత అప్రయత్నంగా కళ్లల్లో వూరిన నీటిని కొనవేలితో మీటివేసింది.